నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

వరంగల్
హనుమకొండ

బుధవారం 1 నవంబర్ 2023
WEDNESDAY, NOVEMBER 1, 2023
WARANGAL HANUMAKONDA
పేజీలు : 16 PAGES

# గడపగడపకూ సంక్షేమం



ప్రచారంలో భాగంగా వృద్ధురాలిని ఓటడుగుతున్న బీఆర్ఎస్ వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే అభ్యర్థి దాస్యం వినయ్‌భాస్కర్

- అభివృద్ధి, సంక్షేమ పథకాలే బీఆర్ఎస్‌ను గెలిపిస్తాయి
- వలస పక్షులు ఎన్నికలొచ్చినప్పుడే వస్తరు
- కల్లబొల్లి మాటలతో లబ్ధి పొందాలని చూస్తరు
- మీ కష్ట సుఖాల్లో పాలుపంచుకునే నన్ను ఆశీర్వదించండి
- బీఆర్ఎస్ వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే అభ్యర్థి దాస్యం వినయ్‌భాస్కర్
- బీఆర్ఎస్‌లో చేరిన 200 మంది కాంగ్రెస్ నాయకులు

12




- స్వరాష్ట్రంలోనే సర్కారు కొలువుల కుంభమేళా
- వివిధ శాఖల్లో భారీగా అవకాశాలు కల్పించిన బీఆర్ఎస్ సర్కారు
- ముఖ్యంగా నీటిపారుదల, పోలీస్, విద్య, వైద్య, వ్యవసాయ శాఖల్లో మస్తు జాబ్‌లు
- టీఎస్పీఎస్సీ గ్రూప్స్ ద్వారా అనేక ఉద్యోగాలు
- మారుమూల ప్రాంతవాసులకూ నౌకర్లు.. ఐటీ కంపెనీల్లో ఉద్యోగాలు అదనం

## పైసలిచ్చుడు లేదు..

# పైరవీకి తావులేదు..

### ఉమ్మడి జిల్లాలో పారదర్శకంగా వేలాది కొలువుల భర్తీ

పైరవీలు.. పైసా లంచం ఇచ్చే పనిలేకుండానే స్వరాష్ట్రంలో నిరుద్యోగ యువతకు సర్కారీ కొలువులు దక్కాయి. 2014 తర్వాత తెలంగాణ ప్రభుత్వం వివిధ శాఖల్లో భారీగా ఉద్యోగాలు భర్తీచేయగా, ఉమ్మడి జిల్లాలో వేలాది మందికి అవకాశాలు లభించాయి. ముఖ్యంగా నీటిపారుదల, పోలీస్, విద్య, వైద్య, వ్యవసాయ శాఖలతో పాటు గ్రూప్స్ ద్వారా అనేక ఉద్యోగాలు దక్కగా పేద, మధ్య తరగతి కుటుంబాల్లో వెలుగులు నిండాయి. రెక్కల కష్టంతో పిల్లలను చదివించిన తల్లిదండ్రులకు, కొలువులతో బీఆర్ఎస్ సర్కారు చేయూతనందించడంతో వారి సంతోషానికి అవధుల్లేకుండా పోయాయి. ఈ సందర్భంగా పలువురు తల్లిదండ్రులు, నౌకర్లు పొందినవారు మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వం పారదర్శకంగా చేపట్టిన నియామకాల ప్రక్రియ వల్లే తమ కల నెరవేరిందని ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

*- వరంగల్, అక్టోబర్ 31 (నమస్తే తెలంగాణ ప్రతినిధి)/వరంగల్ (నమస్తే తెలంగాణ)*

6లో




### యువతకు చాలా అవకాశాలున్నయ్..

దేవరుప్పుల : మిగతా రాష్ట్రాలతో పోల్చితే మన తెలంగాణలో యువతకు ఉద్యోగావకాశాలు పుష్కలంగా ఉన్నాయి. పట్టుదలతో వాటిని అందిపుచ్చుకోవాలి. తెలంగాణలో ప్రస్తుతం ప్రభుత్వ, ప్రైవేట్ ఉద్యోగాలు చాలా ఉన్నాయ. నేను బీటెక్ పూర్తి కాగానే రాష్ట్ర ప్రభుత్వం వేస్తున్న అన్ని పోస్టులకు అప్లయ్ చేసిన. మొదట ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ వచ్చింది, కానీ చేయలేదు. రెండోసారి పంచాయతీ కార్యదర్శి జాబ్ వస్తే ఆరు నెలలు చేశాను. ఆ తర్వాత కానిస్టేబుల్ వచ్చింది. కానీ ఎస్సై కావాలనుకున్నా. పట్టుదలతో పరీక్ష రాసి జాబ్ కొట్టాను. ప్రస్తుతం ఖమ్మం పట్టణంలో చేస్తున్నా. వీటి మధ్యలో సింగరేణిలో ఉద్యోగం కూడా వచ్చింది. మా నాన్న చాలా కష్టపడి చదివించిండు. అందుకు ఫలితం దక్కింది. చాలా సంతృప్తిగా ఉంది. ఇదంతా కేసీఆర్ సర్కారు వల్లే సాధ్యమైంది. యువత అవకాశాలను సద్వినియోగం చేసుకుంటే ఏదైనా సాధించవచ్చు, ఉద్యోగాలు మన దగ్గరికే రావు కదా.

**- జాటోత్ రమేశ్ నాయక్, ఎస్సై, మాల్యాతండా, దేవరుప్పుల**



నర్సంపేటరూరల్: భాంజీపేటకు చెందిన కార్యకర్తలను బీఆర్ఎస్‌లోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి

## సంక్షేమ పాలన బీఆర్ఎస్‌కే సాధ్యం

- అన్ని వర్గాలను ఆకట్టుకుంటున్న బీఆర్ఎస్ మ్యానిఫెస్టో
- తెలంగాణ పథకాలకు ప్రపంచ దేశాలు ఫిదా
- సీఎం సహకారంతో నియోజకవర్గం అన్ని రంగాల్లో అభివృద్ధి
- డివిజన్ ప్రజలు మరోసారి ఆశీర్వదించాలి
- ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి

3

## అభివృద్ధి చేశా.. మళ్లీ ఆశీర్వదించండి

- బీఆర్ఎస్ మ్యానిఫెస్టోకు సీఎం కేసీఆర్ గ్యారంటీ
- ప్రతిపక్షాల కల్లబొల్లి మాటలు నమ్మొద్దు
- మాది మాటల ప్రభుత్వం కాదు.. చేతల ప్రభుత్వం
- బీఆర్ఎస్ హుస్నాబాద్ ఎమ్మెల్యే అభ్యర్థి వొడితల సతీశ్‌కుమార్
- కర్ణాటకలో కరంటు లేక రైతులు ఏడుస్తున్నరు
- 50 ఏండ్లల్లో దళితుల గురించి ఆ పార్టీ ఏనాడూ ఆలోచించలేదు
- మాజీ మంత్రి, నియోజకవర్గ ఇన్‌చార్జి ఇనుగాల పెద్దిరెడ్డి

12



ప్రచారంలో భాగంగా ఎల్కతుర్తి మండలంలో ఎమ్మెల్యే సతీశ్‌కుమార్‌ను ఆశీర్వదిస్తున్న ముస్లిం పెద్దలు



ఐనవోలు మండలం గర్మిళ్లపల్లిలో ప్రచారంలో పాల్గొన్న కడియం శ్రీహరి

## సేవ చేసే అవకాశమివ్వండి

- గర్మిళ్లపల్లిని ఆదర్శంగా తీర్చిదిద్దుతా
- బీఆర్ఎస్ పాలనలో దేశానికే అన్నం పెట్టే స్థాయికి ఎదిగాం
- 24 గంటల కరెంటా, 3 గంటలా.. ప్రజలే నిర్ణయించుకోవాలి
- కాంగ్రెస్, బీజేపీలకు ఓట్లు, సీట్ల మీద ధ్యాసే
- పేదలకు లబ్ధి జరుగుతుంటే ఆ పార్టీలు ఓర్చుకోలేక పోతున్నాయి
- బీఆర్ఎస్ స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే అభ్యర్థి కడియం శ్రీహరి

12